# నామకరణము

పుట్టిన బిడ్డలకు ఆయుస్సు, వర్చస్సు, వ్యవహార సిద్ది కలిగేందుకు ఈ సంస్కారమును చేస్తారు ఈ నామకరణము చేసే విధానము చూడండి. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనము తరువాత నూతన వస్త్రాలు సంకల్పము చేయడముతో ఈ సంస్కారము ప్రారంభమౌతుంది. భర్తకు భార్య దక్షిణముగా వుండాలి. ఒక పల్లెములో బియ్యముపోసి కుడి తొడపై పెట్టుకుని బంగారముతో దక్షిణము నుండి ఉత్తరమునకు భర్త రెండు గీతాలు గీయాలి. మొదటి గడిలో మాసనామము, రెండవగదిలో నక్షత్ర నామము, మూడవ గదిలో వ్యవహార నామము అనగా పిల్లవానికి తానూ పెట్టదలచుకున్న పేరు పెట్టాలి ఈ పేర్లు పెట్టిన తరువాత వాటన్నింటి మీద శ్రీ కారము వ్రాయాలి. తరువాత ఆ నామములకు షోడశోపచార పూజ చేసి పాలు, తేనే నైవేద్యముగా పెట్టాలి ఆ తరువాత దక్షిణము వైపు వచ్చి కూర్చుని కుమారుని బ్రాహ్మణోత్తముడు చెప్పే మన్త్రములచె అభిమంత్రణ చేసి శిశువు శిరస్సు వాసనా చూడాలి. బిడ్డ కుడి చెవిలో బ్రాహ్మణుడు చెప్పే మంత్రములను జపించాలి. శిశువు జన్మించిన 11 వ రోజుగాని, 21 వ రోజున గాని నామకరణము చేయుట మంచిది. అటుల వీలుకానపుడు నెలలోపు బేసి రోజున అయినను చేయవలెను.

| | | | |
|---|---|---|---|
| పసుపు | 100 gr. | కొబ్బరికాయలు | 2 |
| కుంకుమ | 100 gr. | ఉత్తరీయము | 1 |
| విడిపూలు | 1 kg | చిల్లరడబ్బులు | 21 |
| పూలమూరలు | 15 | ఆవు పాలు | 1/2 lt. |
| పండ్లు | 5 types | ఆవు పెరుగు | 250 gr. |
| తమలపాకులు | 20 | ఆవు నెయ్యి | 1 kg. |
| వక్కలు | 200 gr. | తేనే | 100 gr. |
| అగరుబత్తీలు | 1 packet | ఉంగరము | |
| హారతికర్పూరం | 100 gr. | నూతన వస్త్రాలు | |
| గంధం | 1 box | | |
| బియ్యము | 5 kg. | | |